

19 వ వసంతంలోకి ...

సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

బుధవారం,7 జనవరి 2026

8 పేజీలు


## సిఎం పర్యటన ఏర్పాట్లలో

# పొరపాట్లు లేకుండా చూడాలి

**- భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ వెట్రిసెల్వి**





**పోలవరం,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో ఎటువంటి పొరపాటుకు తావులేకుండా ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పోలవరం ప్రాజెక్ట్ సైట్‌లో హెలిపాడ్, ముఖ్యమంత్రి పరిశీలించే పోలవరం ప్రాజెక్ట్ లోని నిర్మాణ పనులైన కాఫర్ డ్యామ్,బట్రస్,గ్యాప్ 1,గ్యాప్ 2, ఈసిఆర్ఎఫ్ డ్యామ్,కుడి కాలువ కనెక్టవిటీస్ వద్ద ఏర్పాట్లను మంగళవారం జేసీ డా.ఎం.జె. అభిషేక్ గౌడ, పోలవరం ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.అనంతరం ప్రాజెక్ట్ మీటింగ్ హాలులో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ అధికారులతో సమీక్షంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించారు.ఎక్కడా ఎటువంటి పొరపాటుకు తావులేకుండా చర్యలు తీసుకోవాల న్నారు. పనుల పురోగతిపై ఛాయాచిత్ర ప్రదర్శనలు ఏర్పాటుచేసి ముఖ్యమంత్రి పోలవరం ప్రాజెక్ట్ సైట్ ప్రదేశాలలోలో పనులు పరిశీలన సమయంలో ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ సిబ్బంది పనుల పురోగతిని సీఎంకు తెలియజేయాలన్నారు. అంతకుముందు హెలిపాడ్,డయాఫ్రమ్‌వాల్, అప్పర్ కాఫర్‌డాం, లోయర్ కాఫర్ డాం,గ్యాప్1,గాప్2, వైబ్రో కంప్రెషన్, తదితర పనులను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీఓ రమణ, ఐటిడిఏ పీఓ రాములు నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, డిపిఓ అనురాధ, ఇరిగేషన్

- తరువాయి 2లో..

## నేడు సీఎం చంద్రబాబు

# పోలవరం పర్యటన

**- పటిష్ట బందోబస్తు చర్యలు : జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్**





**పోలవరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 7వ తేదీ బుధవారం పోలవరం ప్రాజెక్టుపర్యటన పురష్కరించుకొని అధికారులకు బ్రీఫింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్. రాష్ట్ర ముఖ్య మంత్రి పోలవరం ప్రాజెక్టు విచ్చేయనున్న సందర్భంగా పోలీసు అధికారులకి పూర్తిస్థాయి బందోబస్తును మ్యాప్ ద్వారా క్షణ్ణంగావివరిస్తూ బ్రీఫింగ్ నిర్వహించారు.పోలీస్ అధికారులతో పకడ్బందీగా కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లు పూర్తి వచ్చినట్టు తెలిపారు.అప్రమత్తంగా ఉంటూ ట్రాఫిక్ సమస్యలేకుండా, పార్కింగ్ ప్రదేశాల లో మాత్రమే వాహనాలు నిలుపుకునేలా ప్రత్యేక దృష్టిసారించాలనిఆదేశాలు.రూట్ బందోబస్తు, రూఫ్ టాప్‌లపై ప్రత్యేకదృష్టి సారించాలి. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, అప్రమత్తంగా ఉండి బందోబస్త్ విజయవంతం చేయాలని సూచన. ప్రధాన కూడళ్ళలో మూవబుల్ బ్యారికేట్స్ ఏర్పాటు చేసుకోవాలి.వివీఐపి కాన్వాయ్, కంటిన్ జెంట్ ప్లాన్ తో పాటుబందోబస్త్ కూర్పుచేసి,ప్రధానంగా పార్కింగ్, ట్రాఫిక్ కాంపోనెంట్‌తో పాటు అన్ని సెక్టార్‌లు,రూట్, రూఫ్ టాప్ బందోబస్త్‌లు పటిష్టంచేయడం జరిగింది. కల్వర్ట్ చెకింగ్, బాంబ్ మరియు డాగ్ స్క్వాడ్‌లతో యాంటి సబోటేజ్ చెకింగ్,ఆర్.ఒ.పి.,కూంబింగ్‌లు క్షణ్ణంగా నిర్వహించాలని, వి.వి.ఐ.పి.వెళ్ళే మార్గంలో వ్యతిరేఖ దిశలో వాహనాల కదలికలు పూర్తిగా నిరోధించాలని ఆదేశాలు ఇచ్చారు.సిబ్బంది ప్రాపర్ యునిఫారం, ఖచ్చితంగా ఐడి కార్డులు ధరించాలి. ప్రతి ఒక్కరూ తప్పక రెయిన్

- తరువాయి 2లో..

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన డిప్యూటీ స్పీకర్ రఘురామ



**ఉండి,మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాలకు వైద్య ఖర్చులకు ముఖ్య మంత్రి సహాయ నిది ఎంతో ఉపయోగపడుతుందని ఏపీ డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు. కాళ్ల మండలం పెద్దఅమేరం డిప్యూటీ స్పీకర్ క్యాంపు కార్యాలయం వద్ద 38మంది లబ్ధిదారులకు 38,11,930 రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణమరాజు అందించారు.ఈసందర్భంగా రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ. ఇప్పటివరకు ఉండి నియోజకవర్గంలో 663 మంది లబ్ధిదారులకు 5కోట్ల19లక్షల రూపాయ లు సీఎం సహాయనిధి చెక్కులను అందించడం జరిగిందని వారు సూచించారు. ఎంతోమంది బడుగు బలహీన వర్గాల వారు అనారోగ్యంతో అప్పులు చేసి వైద్యం చేయించుకున్న వారికి

- తరువాయి 2లో..

## సమస్యల పరిష్కారానికి

# చిత్తశుద్ధితో కృషి

**- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**
**- ప్రజా దర్బార్ నిర్వహించిన ఎంపీ పుట్టా మహేష్**





**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు పార్లమెంటు పరిధిలోని వివిధ వర్గాల నుంచి తన దృష్టికి వచ్చిన వినతులను కేంద్ర మంత్రులు,అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. ఎంపీ మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ, ప్రజా దర్బార్ నిర్వహించారు. 50 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందించారు. అనంతరం ప్రజాదర్బార్ నిర్వహించిన ఎంపీ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎంపీమీడియాతో మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ చెక్కులపంపిణీలో ఏలూరు పార్లమెంట్ అగ్రస్థానం లో ఉందని చెప్పారు.గత18నెలల్లో తన కార్యాల యం నుంచి 5 కోట్లకు పైగా విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసి

- తరువాయి 2లో..

## యూరియా కొనుగోలులో రైతులను ఇబ్బంది పెడితే

# కేసులు తప్పవ్

**- యూరియాతో పాటు జింక్, గుళికలు కొనాలని ఇబ్బందిపెడితే చట్టపరమైన చర్యలు**
**- రైతులకు ఇబ్బందులు ఉంటే కంట్రోల్ రూమ్ నెంబర్ 83310 56742కు తెలియజేయాలి**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి మంగళవారం జిల్లా, మండల వ్యవసాయశాఖ అధికారులు, ఎరువుల తయారీ కంపెనీల ప్రతినిధులు, హోల్ సేల్, రిటైల్ డీలర్లతో యూరియా లభ్యత,అమ్మకం ధరలు, యూరియాతోపాటు అదనపు ఉత్పత్తులను కొనమని ఇబ్బంది పెట్టడం తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ మండలాల వారీగా సమీక్షంచారు. ఈసందర్భంగా

- తరువాయి 2లో..

# సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి

**మొదటిపేజి తరువాయి**

రికార్డు సృష్టించామన్నారు.పార్లమెంటు సమావేశాల సమయంలో ఏలూరు నియోజకవర్గానికి చెందిన అనేక సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడంలో విజయం సాధించామని చెప్పారు. జ్యూట్ మిల్లు కార్మికులకు ఈఎస్ఐ నుంచి రావాల్సిన బకాయిల కోసం కేంద్ర మంత్రితో మాట్లాడటంతో మొదటి విడత బకాయిలు విడుదలయ్యాయని తెలిపారు. అదేవిధంగా సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలనే డిమాండ్ ను కేంద్రం దృష్టికి తీసుకువచ్చానని, త్వరలో సానుకూల నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నట్లు ఎంపీ వివరించారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు, నాలుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో ఏఐ కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటుకు 2.5 కోట్ల సీఎస్ఆర్ నిధులు తీసుకువచ్చానాని, భవిష్యత్తులో మరిన్ని సీఎస్ఆర్ నిధులు తీసుకువచ్చి వివిధ అభివృద్ధి పనులకు ఉపయోగిస్తామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. ఏలూరు - జంగారెడ్డిగూడెం రోడ్డు, కొవ్వూరు - భద్రాచలం రైల్వే లైన్ అంశాలపై కూడా కేంద్ర పెద్దలతో మాట్లాడుతున్నట్లు చెప్పిన ఎంపీ, త్వరలో శుభవార్త వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

**- పొగాకు రైతుల ఆందోళన -**కేంద్ర ప్రభుత్వం పొగాకు ఉత్పత్తులపై విధించిన భారీ పన్నులతో పొగాకు పంటకు ధరలు తగ్గి నష్టపోతామని ఆందోళన వ్యక్తం చేస్తున్న పొగాకు రైతు సంఘాలు ఏలూరు ఎంపీని కలిసారు. పన్నుల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, రైతుల జీవనోపాధికి భంగం కలగకుండా రెవెన్యూ-పన్నుల విధానాలను మార్చాలని డిమాండ్ చేశారు.

**- సరిపల్లి రోడ్డు నిర్మాణంపై ఎంపీకి కృతజ్ఞతలు -**

పోలవరం నియోజకవర్గం సరిపల్లి, బయ్యన్నగూడెం, డిప్పకాయలపాడు గ్రామాలకు చెందిన ప్రజలు, స్థానిక నేతలు పలువురు మంగళవారం ఎంపీను కలిశారు. హామీ ఇచ్చిన విధంగా సరిపల్లి రోడ్డు నిర్మాణం పూర్తి చేసినందుకు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మూడు పంచాయతీల పరిధిలోని గ్రామాలలో 30 వేలమంది ప్రజలు 30 ఏళ్లుగా సరైన రహదారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక నేతలు గతంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దృష్టికి తీసుకురాగా, స్పందించిన ఎంపీ వెంటనే పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, టిడిపి ఇన్చార్జ్ బొరగం శ్రీనివాస్ లతో మాట్లాడి రోడ్డు మంజూరు చేయించటం జరిగింది. రోడ్డు మంజూరు చేయించటమే కాకుండా, నిర్మాణ పనులు కూడా వేగంగా జరిగేలా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషి చేశారు.

## బాల్య వివాహ రహిత భారతదేశాన్ని సాధిద్దాం

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శ్రీదేవి**




**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికారసంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా గత నెల 3వ తేదీ నుండి 100 రోజులపాటు బాల్య వివాహాల నిరోధంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికారసంస్థ చైర్పర్సన్,జిల్లాప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి తెలియచేశారు. అందులో భాగంగా మంగళవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ భవనమునందు బాల్యవివాహాల నిరోధంపై ప్రజలను అవగాహన కలిగించడం కోసం గోడపత్రికలను ఆవిష్కరించామని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి మాట్లాడుతూ బాల్యవివాహ రహిత భారతదేశంగా తయారు చేయడమే దీని ముఖ్యమని,ఈ బాల్య వివాహాలను నిరోధించడం కోసం అన్ని శాఖలతో పాటు న్యాయ సేవాధికార సంస్థలు కూడా విశేష కృషి చేస్తున్నాయని తెలిపారు. బాల్య వివాహాలు ప్రోత్సహించినా, జరిపించినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. ముందుగా సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని, సమాజానికి ఎంతో మేలు చేసిన వారు అవుతారని అన్నారు.కార్యక్రమంలో పర్మినెంటు లోక్ అథలత్ చైర్ పర్సన్ ఏ.మేరీ గ్రేస్ కుమారి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి .రత్నప్రసాద్ బార్ సోసియేషన్ ప్రెసిడెంటు కొనే సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు ప్రైవేటు వ్యక్తులకు కాంట్రాక్టు ఇవ్వద్దు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్య పనులను ప్రైవేటు వ్యక్తులకు కాంట్రాక్టు ఇవ్వడాన్ని నిలుపుదల చేయాలని, పాత కార్మికులను డివిజన్లు మార్పు ఆపాలని కోరుతూ కమిషనర్ కు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) మంగళవారం వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బజంత్రీ శ్రీనివాస్,ఏఐటియు సి జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్ డాంగే, జిల్లా సహాయ కార్యదర్శి పి.కిషోర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య పనులను పూర్వం పర్మినెంట్ కార్మికులు ఉండేవారని తర్వాత క్రమంలో ఆప్కాస్ విధానం తీసుకొచ్చారని,ఇప్పుడు అది కూడా కాకుండా డివిజన్ల వారీగా వ్యక్తుల పేరుతో పనులు అప్పగిస్తున్నారని అన్నారు.దీనిపై మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఆప్కాస్ పద్ధతిలో తీసుకోవడంపై బ్యాన్ ఉండటం వలన,టీఎల్ ఎఫ్ తీసుకుంటున్నామని, కార్మికులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) యూనియన్ నాయకులు దొడ్డిగర్లనాగబాబు. యలగాడ శివకుమార్. బంగారు రాజు.సతీష్ కుమార్. నిట్టారంగారావు.బంగారు దేవేంద్ర. అంతరాజు లీల ప్రసాద్. వంశి. తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన డిప్యూటీ స్పీకర్ రఘురామ

**మొదటిపేజి తరువాయి**

సీఎం సహాయనిధి ఎంతో దోహదపడుతుందని వారు తెలిపారు. సీఎం సహాయనిది పేదలకు ఒక వరము లాంటిదని బడుగు బలహీన వర్గాల కోసమే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని వారు సూచించారు.

## హెూప్స్ మినిస్ట్రీస్‌చే 130 మందికి కుట్టు మిషన్లు పంపిణీ




**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** హెూప్స్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో 130 మంది మహిళలకు సబ్సిడీపై కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. మంగళవారం చిర్రివారిగూడెం లో సర్పంచ్ చిర్రి జగదంబ అధ్యక్షతన జీలుగుమిల్లి, చిర్రి వారి గూడెం, చంద్రమ్మ కాలనీ, పాలచర్ల, దర్భ గూడెం, పండువారిగూడెం, వినాయకపురం, మామిళ్ళవారిగూడెం గ్రామాలకు చెందిన మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ జరిగింది.

ఈ సందర్భంగా హెూప్స్ మినిస్ట్రీస్ ప్రముఖులు గడ్డం సామ్యూల్ జాషువా మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షతో తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలలో సబ్సిడీపై కుట్టు మిషన్లు అందిస్తున్నట్లు వెల్లడించారు. కుటుంబానికి చేయూతగా ఉండేందుకు మహిళల కోసం తామీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే గిరిజన గ్రామాలలో త్రాగునీటి బోర్లను ఏర్పాటు చేయడం టైలరింగ్ నేర్పించడం వంటి కార్యక్రమాలు చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో హెూప్స్ మినిస్టర్స్ ప్రతినిధి బాలాజీ, డేవిడ్, కిరణ్ పాల్, అలెక్స్, మాజీ ఉపసర్పంచ్ కొప్పుల సత్యనారాయణ, దర్భగూడెం సర్పంచ్ సున్నం ఉషారాణి, కొప్పుల కృష్ణమోహన్, తలారి సతీష్, దారా మనోజ్ గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## సిఎం పర్యటన ఏర్పాట్లలో పొరపాట్లు లేకుండా చూడాలి

**మొదటిపేజి తరువాయి**

ఎస్ఈ దేవప్రకాష్, ట్రాన్స్కో ఎస్ఈ సాల్మన్ రాజు,ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ త్రినాథ్ బాబు,గృహ నిర్మాణశాఖపీడీ సత్యనారాయణ, పోలవరం ప్రాజెక్ట్ సూపెరింటెం డెంటింగ్ ఇంజనీర్ రెడ్డి రామచంద్రరావు, పోలవరం ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

## నేడు సీఎం చంద్రబాబు పోలవరం పర్యటన

**మొదటిపేజి తరువాయి**

కోట్లు తెచ్చుకోవాలని సూచన. అందరూ సమయపాలన పాటిస్తూ, డ్యూటీ పాస్ పోర్ట్ లో ఎవరికి నిర్ణయించిన ప్రదేశాలల్లో వారు తప్పక హాజరుగా వుండాలి.విధి నిర్వహణలో డ్యూటీ పాయింట్ వదిలి వెళ్ళరాదు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో సమస్యని వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలి.

ఎవరైనా అలసత్వం ప్రదర్శించిన, గైర్హాజరు అయినట్లయితే తప్పకుండా శాఖా పరమైన చర్యలు తీసుకోబడతాయని ఎస్పి హెచ్చరించారు.ప్రతిఒక్కరూ మాన్ ప్యాక్‌ను గమనిస్తూ ఉండాలి.బ్రీఫింగ్ అయ్యేంత వరకు విధులలోనే ఉండాలి.అనంతరం గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించనున్న అన్నీ ప్రదేశాలను పూర్తి స్థాయి కాన్వాయి ట్రయిల్ రన్ నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ ఎన్ సూర్య చందర్రావు, ఏఆర్ అదనపు ఎస్పి జి ముని రాజా పోలవరం డిఎస్పిఎన్ వెంకటేశ్వరరావు, ఏలూరు శ్రావణ్ కుమార్ , నూజివీడు డిఎస్పి ప్రసాద్, డిటిసి డిఎస్పి ప్రసాద్ ఏ ఆర్ డీఎస్పీ చంద్రశేఖర్ , ఎస్ బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు , డీఎస్పీలు సిఐ లు ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా కొనుగోలులో రైతులను ఇబ్బంది పెడితే కేసులు తప్పవ్

**మొదటిపేజి తరువాయి**

జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సమృద్ధిగా యూరియా నిల్వలు ఉన్నాయని రైతులు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదన్నారు. జిల్లాలో కొన్నిచోట్ల హెూల్ సేల్, రిటైల్ డీలర్లు యూరియాతోపాటు జింక్, గుళికలు ముడిపెట్టి కొనుగోలు చేయాలని రైతులను ఇబ్బంది పెడుతున్నారన్న విషయం రైతుల ద్వారా తన దృష్టికి వచ్చిందని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇటువంటి చర్యలను ఉపేక్షంచబోమని ఎవరైనా డీలర్లు రైతులను యూరియాతోపాటు అదనపు ఉత్పత్తులు కొనాలని వారి బలవంతం చేస్తేవారిపై కేసులు నమోదుచేస్తామన్నారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ జిఎస్ఎఫ్‌సి, ఇఫ్కో, సిఐఎల్, ఎన్ఎఫ్ఎల్, ఆర్‌సిఎఫ్ ఎంసిఎఫ్ఎల్, ఐపిఎల్ కంపెనీల ప్రతినిధులతో యూరియాతో పాటు అదనపు ఉత్పత్తుల లింకుపై మాట్లాడారు.ప్రతి మండలంలో 100 మంది రైతులతో ఐవీఆర్ఎస్ ద్వారా మాట్లాడి యూరియా సరఫరా, ఎమ్మార్పీ ధరలు, లింకు ఉత్పత్తులు తదితర అంశాలపై అభిప్రాయాలు సేకరించాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, వివిధ ఎరువుల కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 21న పూర్వ విద్యార్థుల సమావేశం

**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక మున్సిపల్ హై స్కూల్,గాంధీనగర్ (పూర్వపు 12 పంపుల స్కూల్)లో మార్చి 1968, 1969 వ సంవత్సరము లలో ఎస్.ఎస్ ఎల్. సి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ కలయక సమావేశం ఈ నెల 21 వ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు స్థానిక రామకృష్ణా పురంలోని సాహిత్య మండలి, శ్రీ పుల్లాభోట్ల శ్రీరామ మూర్తి ప్రాంగణం లో నిర్వహించ నున్నారు. కనుకపై సంవత్సరము లలో ఎస్.ఎస్.ఎల్.సి. చదివిన విద్యార్థులు తప్పక సమావేశములో పాల్గొన వలసినదిగా కన్వీనర్ పుల్లాబోట్ల పురుషోత్తమ రావు కోరారు.వివరాల కు 94404 20831 నెంబర్ లో సంప్రదించ వలసినది గా కోరారు.

# పలు గ్రామాల్లో శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న పితాని వెంకట్





**పోడూరు,మేజర్ న్యూస్:** పోడూరు మండలంలో పలు గ్రామాల్లో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ మంగళవారం పలు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు . పోడూరు మండలం పోడూరు గ్రామంలో జల జీవన్ మిషన్ నిధులు రూ.50.50 లక్షలు అంచనా వ్యయంతో మైక్రో ఫిల్టర్ ,40 కి. లీ వాటర్ ట్యాంక్ శంకుస్థాపన కార్యక్రమంలో పితాని వెంకట్ పాల్గొని మంగళవారం శంకుస్థాపన చేశారు.పోడూరు మండలం కవిటం గ్రామంలో ఉత్తర పేట కాలనీ లో 40 కి.లీ.ట్యాంక్ 30 లక్షలు అంచనా వ్యయంతోఒహెచ్ఎస్ఆర్ ట్యాంకు నిర్వహించిన వాటికి శంకుస్థాపన చేశారు. అలాగే పోడూరు మండలం జగన్నాధపురం గ్రామంలో పిఎంఏజివై నిధులు రూ. 20 లక్షలు అంచనా వ్యయంతో డ్రైనేజీలు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని శంకుస్థాపన చేశారు.అనంతరం పోడూరు మండలం మినిమించిలిపాడు గ్రామంలో పిఎంఏజివై నిధులు రూ.20 లక్షలు అంచనా వ్యయంతో డ్రైనేజీలు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు, ఎంపీడీఓ మంగా కుమారి,వివిధ శాఖల అధికారులు,కూటమి నాయకులు స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# ధన్యజీవి మార్పు బాలకృష్ణమ్మ



**భీమడోలు ,మేజర్ న్యూస్:**ఉపాధ్యాయ ఉద్యమానికి స్పష్టమైన దిశా నిర్దేశం చేసిన మార్పు బాలకృష్ణమ్మ ధన్యజీవని ఎ.పి.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాజు అన్నారు. ఎ.పిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో హై స్కూల్ కేంద్రంగా మంగళవారం మార్పు బాలకృష్ణమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి తో పాటు పలువులు వక్తలు మాట్లాడుతూ, మార్పు బాలకృష్ణమ్మ ఉపాధ్యాయ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని,ఉద్యమ హక్కులు కాపాడటంతో పాటు సమాజ శ్రేయస్సు కు అందించిన సేవలు ఇతరులకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు రమేషు ,నాగేశ్వరరావు ,రఘు ,శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# శ్రీహంస లో మెరిసిన మరొక రేటింగ్ ప్లేయర్



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** విశాఖ పట్నంలో గత నెల 25 నుండి 27 వరకు జరిగిన ఇంటర్నేషనల్ ఓపెన్ ఫీడ్ రేటింగ్ చెస్ట్ టోర్నమెంట్లో జంగారెడ్డిగూడెంకు చెందిన వెంపరాల సూర్య శ్రీ ప్రద్యుమన్ ఆడి మొత్తం 8 రౌండ్లకు గాను ఏడుగురు రేటింగ్ ప్లేయర్స్ తో తలపడి 4 రేటింగ్ ప్లేయర్స్ పై విజయం సాధించి ఇంటర్నేషనల్ క్లాసికల్ రేటింగ్ 1566 సాధించారు. ఇతను స్థానిక ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు 6వ తరగతి చదువుతూ శ్రీహంస చెస్ అకాడమీ నందు గత 18 నెలలుగా కోచ్ కన్నా నాగేశ్వరరావు దగ్గర చదరంగంలో మెలుకువులు నేర్చుకున్నాడు.తను ఆడిన తొలి రేటింగ్ టోర్నమెంట్ లోనే ఈ ఘనత సాధించడం చాలా సంతోషంగా ఉందని,ప్రద్యుమన్ భవిష్యత్తులో ఇంకా మంచి విజయాలు సాధించాలని అకాడమిక్ డైరెక్టర్ సురేష్ తెలిపారు.ఈ సందర్భంగా అకాడమీలో విజేత ప్రద్యుమాన్ కు జరిగిన అభినందన సభలో అకాడమీ డైరెక్టర్,కోచ్, బాలుని తల్లిదండ్రులు,ప్లేయర్స్ పాల్గొని బాలుడికి అభినందనలు తెలిపారు.

# స్వర్ణోత్సవాల సందర్భంగా బెలూన్ ఆవిష్కరణ



**పెనుగొండ,మేజర్ న్యూస్:** ఎస్విపి డాక్టర్_.ఎస్. రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్ పెనుగొండ స్వర్ణోత్సవాలకు సర్వం సిద్ధం చేస్తున్నామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు తెలిపారు.ఈ సందర్భంగా గోల్డెన్ జూబ్లీ బెలూన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు తాడినాగిరెడ్డి,జాయింట్ సెక్రటరీ పెన్మత్స వెంకట సుబ్రహ్మణ్యం రాజు,ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.వి. అప్పారావు, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ _.వి.ఆర్. సూర్యనారాయణ, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఆర్.రామ్మోహన్ రావు, సత్తి సుబ్బన్న రెడ్డి, సుబ్రమణ్యం, ముని బాబు ,ఆఫీస్ సూపరింటెండెంట్ సంకురాత్రి సూర్యనారాయణ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు,అతిథుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈ స్వర్ణోత్సవాలు కళాశాల ప్రగతిని,కళాశాల ఖ్యాతిని రాబోయే 50 ఏళ్లు చెరగని ముద్రగా ఉంచగలవని డాక్టర్ రామచంద్రరాజు ఆశాభావం వ్యక్తం చేశారు.

# రవాణా శాఖ ఆధ్వర్యంలో బస్సు డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిరం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ రోడ్డు రవాణా శాఖ రహదారుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న రహదారి భద్రతా మహోత్సవాలు 2026 సందర్భంగా స్థానిక ప్రాంతీయ రవాణా శాఖ అధికారి కార్యాలయం వద్ద మంగళవారం శిక్షణలో భద్రత సాంకేతిక ద్వారా పరివర్తన అనే లక్ష్యంలో భాగంగా ఉచితం మెగా హెల్త్ చెకప్ ఐ క్యాంప్ జరిగింది.జంగారెడ్డిగూడెం ఇంచార్జ్ ఆర్టీవో ఎస్ఎస్ రంగనాయకులు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పలు సూచనలు చేశారు. తరచు స్కూల్ బస్సు డ్రైవర్లు హెల్త్ చెకప్,కంటి పరీక్షలు చేయించుకొని ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని తెలిపారు. సూపర్ స్పెషలిటీ హాస్పటల్ డాక్టర్ వేణు మాట్లాడుతూ డ్రైవర్లు తరచూ గుండె పరీక్షలు చేయించుకోవాలని కోరారు.విజయ ఐ హాస్పటల్ కేర్ నుండి డాక్టర్ శివ వెన్నెష్,సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎంవిఐ డి.వి.రవి గోపాల్,సిహెచ్ సత్యనారాయణ మూర్తి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.ఈ వైద్య శిబిరంలో పెద్ద ఎత్తున స్కూల్ డ్రైవర్లు 150 మందికి పైగా పాల్గొన్నారు.

# మంచినీటి పైప్ లైన్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** పట్టణంలోని 25వ వార్డు కొడూరు ఎస్టేట్ కాలనీలో మంచినీటి సరఫరా మెరుగుకై మంగళవారం నూతన బోరి బావితోపాటు నూతన పైప్ లైన్ పనులు పూర్తి చేసుకున్న అనంతరం మంచినీటి సదుపాయాన్ని ప్రజలకు అంకితం చేస్తూ ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచినీటి సరఫరా శాశ్వత పరిష్కారానికి చేపట్టిన పైప్ లైన్ పనుల నాణ్యత ప్రమాణాలతో చేపట్టడం జరిగిందని రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని పట్టణంలో ఎక్కడ కూడా మంచినీటి కొరత ఉండకుండా చూడాలని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అధికారులకు సూచించారు. రాబోయే రోజుల్లో కూడా ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కూటమి నాయకులు వార్డు కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పరిధిలో 90శాతం రోడ్ల నిర్మాణం పూర్తి

**- చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి**



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ పరిధిలో 90 శాతం రోడ్లు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని మునిసి పల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి తెలిపారు. స్థానిక 10వ వార్డులో రూ.10 లక్షలతో నిర్మాణం చేయనున్న సిసి రోడ్డుకు మంగళవారం నాగలక్ష్మ శంకుస్థాపన చేశారు. 11వ వార్డులో రూ.12 లక్షలతో నిర్మించనున్న మరొక రోడ్డుకు ఆమె శంకుస్థాపన చేశారు.అంబికా రెస్టారెంట్ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు 10వ వార్డ్ లో కాంక్రీట్ డ్రాయినేజ్ నిర్మాణంకు రూ.35 లక్షలు,సాలిపేట రోడ్డు కూడా కాంక్రీట్ తో కేటాయించటానికి రూ.30 లక్షలు కేటాయించడం జరిగిందని తెలిపారు. 10వ వార్డు తెలుగుదేశం అయినా రాజకీయ భేదాలు లేకుండా ఇక్కడ అభివృద్ధికి సహకరించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్_.వెంకటరమణ,10వ వార్డు కౌన్సిలర్ తెలగరపుజ్యోతి,కార్యదర్శిమనోజ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు మహా సభల్లో ఛాంబర్ అధ్యాపకురాలికి ప్రశంసా పత్రం



**పాలకొల్లు,మేజర్న్యూస్:**స్థానిక బిఆర్ఆర్ అండ్ జికెఆర్ డిగ్రీ , పీజీ కళాశాలలో తెలుగు అధ్యాపకు రాలుగా పనిచేస్తున్న నరసమాంబ కి 3,4, 5వ తారీఖులలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమరావతిలో నిర్వహించిన మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు 2026 నందు కవి సమ్మేళన కార్యక్రమంలో భాగంగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి..వెంకటేశ్వరరావు తెలిపారు, నరస మాంబ ప్రపంచ తెలుగు మహాసభల ఆహ్వానం మేరకు కవి సమ్మేళ నంలో కవితను రచించి స్వయంగా ఆలపించుట జరిగినదని అన్నారు


**CHANGE OF NAME**

I Nitta Tambi(Old Name)S/o.Nitta Babu,Residing at 3-14/1,Janampeta, Pedavegi Mandalam, Jagannadhapuram, Eluru District,AP-534475.I have Changed my Name as Nitta Ramesh(New Name)S/o.Nitta Babu,Hereafter my Name is Known as Nitta Ramesh (New Name)

# యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలి





**– క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కామినేని**

**– పేకాట,కోడిపందాలు వంటి వాటికి దూరంగా ఉండాలని హితవు**

**కైకలూరు,మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ,డి.ఎస్.పి శ్రావణ్ కుమార్ సూచనల మేరకు కైకలూరు టౌన్ సిఐ రామకృష్ణ ,ఎస్సై వెంకట కుమార్, శ్రీను సౌజన్యంతో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రీమియర్ లీగ్ 2026 టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ కైకలూరు మండలం ఆటపాక గ్రామ పరిధిలోని నాగాపురంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ప్రారంభిచారు. ఈ సందర్భంగా గ్రామీణ యువతను పేకాట, కోడి పందాలు వంటి అసాంఘిక కార్యక్రమాల నుండి దూరంగా ఉంచి, సాంప్రదాయ క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా గ్రామాలలో చైతన్యం చేయటమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పోలీస్ అధికారులు పేర్కొన్నారు. కామినేని మాట్లాడుతు యువత ,సమాజం శ్రేయస్సు కొరకు కోడి పందాలు, జూదాలు జోలికి వెళ్లకుండా క్రీడల పట్ల ఆసక్తి చూపటం ద్వారా శారీరకంగా మానసికంగా దృఢంగా ఎదగ గలరని, అసాంఘిక మార్గాల నుండి దూరంగా ఉంచడంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని కైకలూరు పోలీస్ శాఖవారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు,నియోజకవర్గ టిడిపి కన్వినర్ వీరమల్లు నరసింహారావు ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రేలంగి సోసైటీకి అవార్డు రావడం హార్షణీయం



**ఇరగవరం,మేజర్‌న్యూస్ :** మండలంలోని రేలంగి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంనకు ఉత్తమ సోసైటీ అవార్డు ం ా వ డ ్ ం హార్షానీయమని టీడీపీ నాయకులు మాజీ జడ్పీటీసీ సభ్యులు చుక్కా సాయిబాబు అన్నారు. మంగళవారం రేలంగి పిఏసిఎస్‌లో జరిగిన అభినందనసభలో పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల సంక్షమానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వం ఇంచార్జిల పాలనలో సోసైటీలని ఇష్టం వచ్చినట్లు అధికార దుర్వినియోగం చేసారన్నారు. చంద్రబాబు నాయుడు నేత్రుత్వంలో శాసన సభ్యులు అరిమిల్లి రాధాకృష్ణ రైతులను అభివృద్ధి పదంలో నడిపించడానికి ప్రణాళికబద్ధంగా ముందుళ్తున్నారని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో పలు సోసైటీలు ఉత్తమ అవార్డులకు నామినేట్ చేయబడి ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వంతో పాటు రైతుల సహకారం తోడైతే మరింత అభివృద్ధి సాధించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, రైతులు, సోసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

### పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మ్మెల్యే సొంగా రోషన్



జంగారెడ్డిగూడెం,మేజర్ స్యూస్ : స్థానిక డాంగే నగర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన, ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్.పట్టణంలో డాంగే నగర్‌లో (ఎన్ హెచ్ పి) (ఏపిహెచ్ ఎస్ఎస్ పి) రూ.104.92 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శాసన సభ్యులు,కూటమి నాయకులతో కలిసి మంగళవారం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆస్పత్రిలోని గదులను పరిశీలించారు.

వైద్యులతో పరిస్థితుల ను అడిగి తెలుసుకున్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులతో పాటు పట్టణ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అమ్మవారి కరుణ కటాక్షం అందరిపై ఉండాలి







**– మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** నగరంలో జరుగుతున్న జాతర మహెూత్సవాలు సందర్భంగా అమ్మవారి కరుణ కటాక్షం చల్లని దీవెనలు అందరిపై ఉండాలని నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు.గ్రామ దేవతలైన శ్రీ గంగానమ్మ తల్లి,మహాలక్ష్మమ్మ,వినుకొండ అంకమ్మ పోతురాజు బాబులను దర్శించుకుని మేయర్ నూర్జహాన్ ఎస్ఎంఆర్ పెదబాబు కుటుంబం తరఫున పడమర వీధి అమ్మవార్లకు అలాగే పవర్ పేటలో ఉన్న అమ్మవార్లకు మంగళవారం ఉదయం సారే సమర్పించి మొక్కుబడి తీర్చుకున్నా మన్నారు.ఇప్పుడు జరుగుతున్న జాతరలో ఒక కొత్తదనంతో ఉప్పొంగిన ఉత్సాహం భక్తిశ్రద్ధలతో గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ కదలివెళ్లి లక్షలాదిమంది భక్తులు అమ్మవార్లను దర్శించుకుంటున్నారని మేయర్ అన్నారు. ఈ జాతరలో ప్రత్యేకంగా మహిళలు అమ్మవార్ల మెడల వద్దకు తరలివచ్చి కుంకుమ పూజలు,పారాయణాలు,కోలాటకం నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొనడం విశేషం అన్నారు.జాతరలో ప్రత్యేకంగా ప్రాంతాలవారీగా కుటుంబాలు సమూహంగా మహిళలు డప్పు వాయిద్యాలు,వివిధ రకాల వేషాలు ఏర్పాటు చేసుకొని తయారుచేసిన పిండి వంటలు,పళ్ళు,ఫలహారాలతో సారే పట్టుకొని ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారి మేడలు వద్దకు వెళ్లి సారే సమర్పించడం ప్రత్యేకత అని మేయర్ అన్నారు.

### పంచాయతీల ట్రాక్టర్లను ప్రారంభించిన విప్ నాయకర్



**మోగల్తూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రామ పంచాయతీలకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతి ట్రాక్టర్ల ను మంగళవారం ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ముత్యాలపల్లి గ్రామంలో బండి ముత్యాలమ్మ ఆలయం సమీపంలో పెరుపాలెం సౌత్‌ఉ1, పెరుపాలెం సౌత్‌ఉ2, కే.పీ.పాలెం నార్త్, కే.పీ.పాలెం సౌత్, ముత్యాలపల్లి, కొత్తట, కాలిపట్నం వెస్ట్ గ్రామ పంచాయతీలకు చెందిన 7 ట్రాక్టర్లను ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, గ్రామాల పరిశుభ్రత పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడంలో ఈ ట్రాక్టర్లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. "స్వచ్ఛతే ఆరోగ్యానికి మూలం" అని పేర్కొంటూ,స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనకు ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించవచ్చని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ సిహెచ్ త్రిశూలపాని, తాసిల్దార్ రాజు కిషోర్, మొగల్తూరు సొసైటీ నిప్పులేటి తారక రామారావు,ఘట్టం శ్రీను, వలవల నాని ,బందెల రవీంద్ర, దేశినిడి గంగాధర్, అడ్డాల సూరిబాబు, అందే దొరబాబు, లాక్కు బాబి, దాసరి కృష్ణాజి, కొల్లాటి బాలకృష్ణ, అడ్డాల ఏడుకొండలు, మేళం బన్ను, వనమాల శ్రీను, వాటాల కృష్ణమూర్తి, దేశం శెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ పాస్ పుస్తకాలు అందజేయాలి : విప్ నాయకర్



**మొగల్తూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని సెరేపాలెం గ్రామంలో మంగళవారం నిర్వహించిన "మన భూమిఉమన పట్టా" కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా హాజరై భూ యజమానులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మన భూమిఉమన పట్టా" కార్యక్రమం ద్వారా భూ యజమానుల హక్కులు స్పష్టంగా నమోదు కావడం వల్ల రైతులకు భద్రతతో పాటు ఆర్థిక స్థిరత్వం లభిస్తుందన్నారు. అర్హులైన ప్రతి భూ యజమానికి పట్టాదార్ పాస్ పుస్తకాలు అందేలా అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షమమే ప్రధాన లక్ష్యంగా అనేక పథకాలు అమలు చేస్తోందని, వాటిని సమర్థవంతంగా వినియోగించుకుని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజ్ కిషోర్,ఎంపీడీవో త్రిశూలపాని , మొగల్తూరు సొసైటీ నిప్పులేటి తారక రామారావు, వలవల నాని ,బందెల రవీంద్ర, దేశినిడి గంగాధర్, తణుకుల మునీశ్వరరావు, తాతాజీ, కత్తుల శ్రీనివాస్, దుసనపూడి సత్యనారాయణ, లాక్కు బాబి, దాసరి కృష్ణాజి ,కొత్తపల్లి రాంబాబు, గరగ పెద్దిరాజు, మైలబత్తుల రాంబాబు, దూసనపూడి పెద్ద సత్యనారాయణఅడ్డాల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు



**పోడూరు,మేజర్ న్యూస్:** రాబోవు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోడిపందాలు, జూదం గుండాట, అక్రమ మధ్యం అమ్మకము మొదలగు అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన ఎడల వారిపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకునబడనని తెలియజేయుటకు గాను ముందస్తు చర్యలలో భాగముగా మంగళవారం తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ అధ్యక్షతన మండల స్థాయి కో–ఆర్డినేషన్ మీటింగు నిర్వహించారు. ఈ సమావేశమునకు ఎంపీడీవో, ఎంఈఓ, ఏఎస్ఐ, డిప్యూటీ తహసిల్దార్ మొదలగు మండల స్థాయి అధికారులు హాజరై ఉన్నారు.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి



– శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు

**భీమడోలు,మేజర్ న్యూస్ :** రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం తగు పథకాలను రూపొందించి అమలు చేస్తుందని, వీటిని సద్వినియోగపరుచుకోవాలని, శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు కోరారు. ఇటీవల కాలంలో 104,108 సర్వీసులతో పాటు , ఏరియా హాస్పిటల్ స్థాయిలో, ఏలూరు కార్పొరేట్ హాస్పటళ్ళ కు తగ్గకుండా సేవలందిస్తున్న భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రంపై కొన్ని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో వాస్తవాలను తెలుసుకొనేందుకు శాసనసభ్యులు, ఇతర కూటమి నాయకులు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం. ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి విభాగంలోనికి వెళ్లి అక్కడ అందుబాటులో ఉన్న సేవలతో పాటు, రోగులకు అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా 108 వాహనాన్ని సందర్శించి, దాని పనితీరు, అందిస్తున్న సేవలు ఇతర అంశాల గురించి అక్కడ స్టాఫ్ తో మాట్లాడారు. ఇదే క్రమంలో 104 ద్వారా అందుతున్న 41 రకాల సేవల పనితీరు పరిశీలించారు. ఆ తర్వాత భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రంలోని లేబరేటరీని సందర్శించి అక్కడ ప్రతిరోజు 800 కు తప్పకుండా పరీక్షలు చేస్తున్నట్టు గమనించారు. ఈ మేరకు ఆరోగ్య కేంద్రం గైనకాలజిస్ట్, పర్యవేక్షకులు డాక్టర్ ఎన్ సునీత సేవలను అభినందించారు. 104 ,108 సేవలతో పాటు భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రం సేవలను విమర్శించటం సరికాదని హితవును పలికారు .ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పత్తి మదన్, డి పుల్లయ్య నాయుడు, ఎ.ఎంసి చైర్మన్ శేషగిరి, యుగంధర్, ఆదిరెడ్డి సత్యనారాయణ ప్రసాద్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి పాల్గొన్నారు.

# మన శంకర వరప్రసాద్ గారు బెనిఫిట్ షో మొదటి టికెట్ 1లక్ష 2వేలు



**నరసాపురం, మేజర్ న్యూస్:** స్థానిక అన్నపూర్ణ థియేటర్ వద్ద మంగళవారం మెగాస్టార్ చిరంజీవి మన శంకర వరప్రసాద్ గారు సినిమా బెనిఫిట్ షో మొదటి టికెట్ వేలం పాటలో 1,02,000 రూపాయలకు లక్ష్మణేశ్వరం గ్రామానికి చెందిన మెగా అభిమాని చాగంటి గణేష్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, డీసీఎంఎస్ జిల్లా అధ్యక్షులు చాగంటి మురళీకృష్ణ, మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకీ రామ్, థియేటర్ అధినేత అందే కవి కుమార్, జనసేన నేత కోటిపల్లి వెంకటేశ్వరరావు, కోటిపల్లి సురేష్, డాక్టర్ కోటేశ్వరరావు, మహిళా నాయకురాలు శిరిగినీడి రాజ్యలక్ష్మి, గన్నబత్తుల సత్యవతి, పోలిశెట్టి నలిని, అంబటి అరుణలు పాల్గొని చిరంజీవి సేవలను కొనియాడారు. సినిమా మంచి విజయం సాధించాలని ఏప్పటికి చిరంజీవి నెంబర్ వన్ స్థానంలో వెలుగొందాలని కోరారు.మరిన్ని మంచి చిత్రాలలో నటించాలని ఆకాంక్షించారు.మెగా అభిమానులు కోపల్లి శ్రీనివాస్, అంజనా సత్తిబాబు, గుగ్గిలపు శివరామకృష్ణ చెన్నంశెట్టి నాగు, బోయిడి శ్రీను,దివి సత్యన్, అడ్డాల బాబి, గ్రంధి శ్రీనివాస్, మేడిది ప్రభాకర్, పిల్లా శ్రీహరి, పోలిశెట్టి సాంబ తదితరులు పాల్గొన్నారు

# ఊరుసు మహోత్సవములో మున్సిపల్ కో - ఆప్షన్ మెంబర్ ఎస్ఎంఆర్



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక 44వ డివిజన్ గన్ బజార్ లో హజరత్ యా అలీ ముషికిల్ కుషా మహత్ముల వారి ఉరుసు మహోత్సవం కార్యక్రమం హజరత్ మౌలా అలీ ముష్కిల్ కుషా మహత్ముల (గొలుసులపంజ)వారి ఉరుసు మహోత్సవం కార్యక్రమంలో నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా పెదబాబును ఉరుసు నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సబ్బన శ్రీనివాసరావు,ఎర్రం శెట్టి నాగబాబు,బత్తిన విజయ్ కుమార్,పాము శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# సోలార్‌తో పర్యావరణ పరిరక్షణ,విద్యుత్ బిల్లుల భారం తగ్గుదల

– ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు



**భీమడోలు,మేజర్ న్యూస్:** సోలార్ విద్యుత్ వినియోగం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు, విద్యుత్ బిల్లులు తగ్గి ఆర్థికంగా లాభ సాటిగా ఉంటుందని, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. భీమడోలు కేంద్రంగా పనిచేస్తున్న మాస్టర్ టెక్ సోలార్ సొల్యూషన్స్ సంస్థ సోలార్ యూనిట్ల అమ్మకాల కోసం నూతన విధానాలను రూపొందించింది. ఇంతవరకు 3 .వి. సోలార్ విద్యుత్ కనెక్షన్ తీసుకున్నవారికి ప్రభుత్వ పరంగా రూ.78వేలు రాయితీని అందించేవారు. తాజాగా కొన్ని సంస్థలు యూనిట్ ధరను తగ్గించడంతోపాటు, స్పెషల్ డిస్కౌంట్ కింద రూ.22వేలు వరకు అదనపు రాయితీని ప్రకటిస్తున్నాయి. కానీ మాస్టర్ టెక్ సోలార్ సొల్యూషన్స్ సంస్థ వీటికి అదనంగా లక్కీ డ్రాను ప్రకటించింది. దీనిలో భాగంగా ప్రథమ బహుమతి పొందిన వారికి లక్షలాది రూపాయల విలువ గల సోలార్ యూనిట్‌ను ఉచితంగా అందజేయనుంది. ఇదేవిధంగా రెండు,మూడు బహుమతులు పొందిన వారికి ప్రభుత్వం ప్రకటించిన రాయితీ కి అదనంగా రూ.40వేలు,రూ.30వేలు రాయితీని ప్రకటించింది. ఈ మేరకు భీమడోలు లో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో లక్కీ డ్రా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆప్కాబ్ చైర్మన్ పాల్గొన్నారు. అతిథిగా ట్రాన్స్‌కో ఎడిఇ . మల్లేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సోలార్ వినియోగం, కలిగే ప్రయోజనాలు, ధరకాస్తు చేసుకునే విధానం గురించి వివరించారు. మాస్టర్ టెక్ సోలార్ సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ డిల్లేశ్వరరావు ,తమ సంస్థ అందించే సోలార్ యూనిట్ వల్ల వినియోగదారుల కలిగే ప్రయోజనాలు, ప్రత్యేకతలు,అమ్మకానికి ముందు ,అమ్మిన తర్వాత సంస్థ అందించే సేవలు గురించి వివరించారు. అనంతరం నిర్వహించిన లక్కీ డ్రాలో కొత్త అంబరు పేట గ్రామానికి చెందిన షేక్ మాబు సాహెబ్ ప్రథమ బహుమతి ,భీమడోలు కు చెందిన తాడిమల్ల భవాని ద్వితీయ బహుమతి, కురళ్ళగూడెం గ్రామానికి చెందిన బి అనంతలక్ష్మ తృతీయ బహుమతి పొందినట్టు ప్రకటించి బహుమతులను అతిధుల.ద్వారా ద్వారా అందజేశారు.కార్యక్రమంలో ట్రాన్స్.కో ఎ.ఇ.ఎ.శివాజీ, మాధురి కాలేజీ ఇంచార్జి ప్రిన్సిపాల్ బాలు, ఎ.ఎం.సి చైర్మన్ శేషగిరి,కూటమి నాయకులు పత్తి మదన్,పటేల్, సంస్థ ప్రతినిధులుసురేష్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యావికాస్ ఉత్తమ విద్యాసంస్థగా అభివృద్ధి చెందాలి



**జంగారెడ్డిగూడెం ,మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెం విద్యా వికాస్ విద్యా సంస్థలు రాబోయే కాలంలో ఉన్నత ప్రమాణాలతో జిల్లా, రాష్ట్రంలోనే ఉత్తమ విద్యా సంస్థలుగా అభివృద్ధి చెందాలని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. విద్యావికాస్ రజతోత్సవ వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్,ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు,విశిష్ట అతిథులుగా జడ్పిటిసి పోల్నాటి బాబ్జి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాథరావు పాల్గొన్నారు. విద్యా వికాస్ డైరెక్టర్లు వి.శ్రీనివాసరావు, పి.సతీష్ చంద్ విద్యావికాస్ ప్రగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్,పట్టణ ప్రముఖులు రావూరి కృష్ణ, మండవ లక్ష్మణరావు,పరిమి సత్తిపండు, పెనుమర్తి రామ్ కుమార్,మాజీ జెడ్పిటిసి ఘంటా సుధీర్ బాబు,కుక్కల మాధవరావు, సిహెచ్ రామలింగేశ్వర రావు,బి.రాజ్ పాల్ కుమార్,వలవల తాతాజీ,సూర్య శ్రీనివాసరావు,తెలగరపు జ్యోతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

# విజయవంతంగా స్వచ్ఛ సంక్రాంతి - స్వచ్ఛ పంచాయతీ కార్యక్రమాలు

– ఎంపీడీవో కె.కిరణ్ కుమార్ వెల్లడి



**కొయ్యలగూడెం రూరల్, మేజర్ న్యూస్** చెత్త రహిత గ్రామపంచాయతీ లుగా మార్చే విధంగా ప్రభుత్వం ప్రతిష్ట ప్రణాళికలతో పంచాయితీల అభివృద్ధికి కృషి చేస్తుందని మండల ప్రజా పరిషత్ ఉన్నత అధికారి కే.కిరణ్ కుమార్ వాక్యానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: స్వచ్ఛ సంక్రాంతి –స్వచ్ఛ గ్రామ పంచాయతీః కార్యక్రమాల ద్వారా గ్రామాలలో చెత్త ను తొలగించడం డ్రైనేజీలలో పూడికతీత వంటి కార్యక్రమాలను చేపట్టటం జరిగిందని అన్నారు. సీతంపేట , నరసన్న పాలెం గ్రామపంచాయతీలలో రోడ్డు పక్కన ఉన్నటువంటి చెత్తాచెదారం జెసిబిల సాయంతో ట్రాక్టర్ పై తొలగించడం జరిగిందని పంచాయతీలో ఉన్నటువంటి ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని. ఎక్కడపడితే అక్కడ వేయకూడదని పంచాయితీ వాహనాలలో చెత్తను వేయాలని కోరారు. అనంతరం రామానుజపురం నరసన్న పాలెం గ్రామంలో గార్బేజ్ హిప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నటువంటి ప్రదేశాన్ని పర్యవేక్షించి గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి కి పలు సూచనలను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి రాంబాబు, వీఆర్వో అడపా రాంబాబు ,పలువురు పాల్గొన్నారు.

# ప్రతిభ ఉపకార వేతనాలకు తుమ్మగూడెం విద్యార్థులు ఎంపిక



**చాట్రాయి, మేజర్ న్యూస్:** మండలంలోని తుమ్మగూడెం గ్రామానికి చెందిన విద్యార్థులు పానుగంటి దివ్య చందు, పాక యశ్వంత్ ప్రతిభ చాటి చెప్పటంతో కొండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభ ఉపకార వేతనాలకు ఎంపికైనట్లు తెలిపారు.గుంటూరు జిల్లా, వెనిగండ్ల, కొండిన్య పురంలో ట్రస్ట్ చైర్మన్ డా.పి.శివన్నారాయణ సోమవారం పురస్కారాలను అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలువురు గ్రామస్తులు అభినందించారు.

# బాల్య వివాహ రహిత సమాజం నిర్మిద్దాం : ఎంపీడీవో మనోజ్





**ఉంగుటూరు,మేజర్ న్యూస్:** బాల్య వివాహ రహిత సమాజం నిర్మించడానికి అందరూ కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు.మంగళవారం ఉంగుటూరు మండల పరిషత్ కార్యాలయం హాలులో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం శాఖ,'బేటీ బాఛావ్ భేటీ పడావో' ,భీమడోలు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మండల స్థాయి బాల్యవివాహ నిరోధక అధికారులకు శిక్షణ కార్యక్రమం జరిగింది.ఎంపీడీవో గంజి రాజ్ మనోజ్ మాట్లాడుతూ ఆడపిల్లకు 18 ఏళ్లలోపు వివాహం చేయడం ద్వారా వారు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారన్నారు. గ్రామాలలో బాల్యవివాహ సమాచారం తెలిసిన వెంటనే సిఎంపీఓ లు తీసుకోవాల్సిన తక్షణ చర్యలు, వారి ప్రాథమిక విధులు,బాల్యవివాహాల నిరోధానికి సంబంధించి జీవో నం.31,39 అమలుపై సమగ్ర అవగాహన కల్పించారు. తాహసిల్దార్ వై.పూర్ణచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ బాల్యవివాహాలు ఒక సామాజిక దురాచారమని,వాటి నిర్మూలనకు అన్ని శాఖల సమన్వయంతో పాటు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు.భీమడోలు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ సునీల్ రాజశేఖర్ మాట్లాడుతూ ఎక్కడైనా బాల్యవివాహం జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా 112 నెంబర్లకు సమాచారం అందించాలని ఏలూరు జిల్లా చైల్డ్ హెల్ప్‌లైన్ ప్రతినిధి వై.వి.రాజు కోరారు.బాల్యవివాహ వ్యతిరేక 100 రోజుల కార్యాచరణలో భాగంగా బాల్యవివాహ వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో డీసీపీయూ సిబ్బంది సునీత, సెక్టార్ ఐసీడీఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, పంచాయితీ అధికారులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, క్రాఫ్ ఎన్జీఓ ,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జున్నూరు పంటకాలలో పశువుల ఖళేబరాలు

– ఆందోళన చెందుతున్న ప్రజలు



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** వాతావరణ, నీటి కాలుష్యం వల్ల అనేక రోగాలతో ప్రజలు సతమతమవుతున్నారు. గ్రామీణ ప్రాంతాలకు తాగునీరు అందించే కాలువల్లో చనిపోయిన పశువుల కళేబరాలు, ఇతర చెత్త ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. మండలంలోని జిన్నూరు పంట కాలవద్వారా అనేక గ్రామాలకు తాగునీరు సరఫరా అవుతుంది.ఈ కాలవ ద్వారా నీటిని పంపించేసి కొళాయి చెరువుల్లో నింపుతారు. కాలువ నిండా వ్యర్ధాలు ఉండటం సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు.కొప్పర్రు, పంట కాలవ, బ్రాంచ్ కాలువ సమీపంలో ఆగిపోయిన, గుర్రపు డెక్క, చచ్చిపోయిన, గేది దూడలు,అనేక కుళ్ళిన, కోళ్లు, చచ్చిన రొయ్యలు, చేపల మూటలు అనేక వ్యర్ధాలు నిండిపోయి ఉన్నాయి. చూసిన ప్రజలు ఈ దుస్థితి ఏమిటి అని చర్చించుకుంటున్నారు. ఆక్వా పరిశ్రమ రావటంతో తాగునీటి జలాలు కలుషితమయ్యాయి. వాటిని తాగాలంటే మైక్రో ఫిల్టర్ ద్వారా శుభ్రం చేయాలి. ఇటీవల ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ నల్లి వరలక్ష్మి, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. అయినప్పటికీ పరిష్కారం కాలేదు. సంబంధిత శాఖల అధికారులు దృష్టి సారించి పశువుల కళేబరాలను, చెత్తను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

### వైసీపీ నుండి జనసేనలో చేరిన దళిత నేత కాకిలేటి ఆనంద్



**నరసాపురం, మేజర్ న్యూస్ :** జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి దళిత నేత మండలంలోని చిట్టవరం గ్రామం వైసీపీ పార్టీ ఆవిర్భావం నుండి ఆ పార్టీ అభివృద్ధికి కృషిచేసిన కాకిలేటి ఆనంద్ కుమార్ (మధు)వైసీపీకి రాజినామ జనసేన పార్టీలో చేరారు.మంగళవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ జనసేన కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వాతాడి కనక రాజు,పి పాలెం ఎంపీటీసీ దొరబాబు,కొల్లా బత్తుల నర్సింరావు,కొల్లా బత్తుల వెంకటశ్వరావు,సోడ దాసి శ్రీధర్,పేమ్మాడి సుధాకర్, బొడ్డు ఆశీష్ కుమార్, మాజీఎంపీటీసీ ఈద జోన్నిబుల్లి రాజు,నల్లి రాజేష్,నల్లి ప్రసాద్,కుసుమ కిరణ్, కప్పల నీకల్,బాలం దాసు, అడిదేల టీంకు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు



– జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రామరాజు

**నరసాపురం,మేజర్ న్యూస్ :** నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా టీడీపీ అధిష్టానం నుండి అందిన ఉత్తమ కార్యకర్త అవార్డులను నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంతెన రామరాజు, అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి,రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్ది రాజు ఎంపికైన ఉత్తమ కార్యకర్తలకు ప్రదానం చేసారు. ఈ సందర్భంగా జిల్లా టిడిపి అధ్యక్షులు మంతెన రామరాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసే వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని, రాష్ట్ర పార్టీ దగ్గర పనిచేసే వారి డేటా అంతా అందుబాటులో ఉన్నదన్నారు. పార్టీలో కష్టపడి పనిచేస్తున్న ఎంతోమందికి చంద్రబాబు నాయకత్వంలో ఉన్నత పదవులు కట్టబెట్టారని అన్నారు. తెలుగుదేశం పార్టీని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, అగ్నికుల క్షత్రియ కన్వీనర్ కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొలచిన శ్రీ పద్మ, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పాలూరి బాబ్జీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు వ్యక్తిగత కార్యదర్శిసంకు భాస్కర్ నాయుడు, శిరిగినీడి రాజ్యలక్ష్మి, వాతాడి ఉమామహేశ్వరరావు, గుడాల సునీత, మావూరి ఆనంద్, జక్కంకాశి నరసాపురం నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ నుండి వచ్చిన పత్రాలను అందజేశారు. పలువురిని సత్కరించారు.

## గ్రామాలలో వికసిత్ భారత్ గ్రామసభలు



**పోడూరు,మేజర్ న్యూస్:** పోడూరు మండలంలోని 16 గ్రామాల పంచాయితీలలో స్పెషల్ గ్రామసభలు ఆయా గ్రామ సర్పంచుల అధ్యక్షన మండల్ లెవిల్ అధికారుల ఆధ్వర్యంలో సోమవారం గ్రామసభలు నిర్వహించారు.ఈగ్రామసభలో కొత్తగా ఏర్పడిన చట్టంలో మార్పులు ప్రతి కుటుంబానికి 125 రోజుల పనులు కల్పించడం, కొత్త పనులు గుర్తింపు పథకం ఉపయోగాల గురించి గ్రామస్తులకు, ఉపాధి శ్రామికులకు పోడూరు గ్రామ పంచాయతీ నందు సర్పంచ్ చేట్టి బత్తుల సువర్ణ రాజు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.దీనికి స్పెషల్ ఆఫీసర్ గాఎంపీడీవో బిఎస్ఎల్ ఎం కుమారి హాజరై కొత్త చట్టంలో వచ్చే మార్పులను తెలియజేశారు. మండల ఏపీఓ అన్ని గ్రామాలలో గ్రామ సభలో సక్రమంగా నిర్వహించారు. ఉపాధి శ్రామికులకు అవగాహన కల్పించుటజరుగుతుందని ఈసందర్భ ంగా ఆమె తెలిపారు. ఈ గ్రామసభలో కూటమి నాయకులు, రైతులు, అధిక సంఖ్యలో ఉపాధి శ్రామికులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం కోసం కుక్కర్ బహూకరణ



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలో గల జీవీఎస్ఆర్ మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ కు ఆర్టిఐ మాజీ కమిషనర్ ఐలాపురం రాజా విజయవాడ వారు పాఠశాలకు 12 లీటర్ల ప్రెస్టేజ్ కుక్కర్ బహుకరణ చేశారు. పాఠశాల శాశ్వత దాత పి.ఎన్.డి.వి ప్రసాద్ ద్వారా ఎండిఎం వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన శుచికరమైన భోజనాన్ని అందిస్తున్న ప్రభుత్వ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంలో అన్నంలో ఫోర్టిఫైడ్ రైసులో ఉండేటువంటి పోషకాలు పోకుండా గంజి వార్చకుండా వండుతున్నారు. దీనివల్లన పోషకాలు కోల్పోకుండా అన్నాన్ని వడ్డించవచ్చని చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాయపూడి భవానీ ప్రసాద్ మాట్లాడుతూ దాతల సహకారం వలన పాఠశాల ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. దాతను ఎస్ఎంసి చైర్మన్ కరణం పాపారావు, పి ఎం సి సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సహోపా ధ్యాయులు జి.వెంకటేశ్వర్లు. మధుసూదన్ రెడ్డి.లీలాకుమారి. ఎండిఎం నిర్వాహకులు శిడగలక్ష్మి. సాయి కుమారి పాల్గొన్నారు,

## ఇతర ప్రాంతాల మద్యం తీసుకువస్తే చట్టపరమైన చర్యలు

– ఎక్సైజ్ సిఐ రాంబాబు



**నరసాపురం, మేజర్ న్యూస్ :** రాబోయే సంక్రాంతికి దేశ విదేశాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుండి అనేకమంది కుటుంబ సమేతంగా స్వగ్రామాలు వస్తూ ఉంటారు. సంక్రాంతి పండుగను సాంప్రదాయ బద్ధంగా జరుపుకునేందుకు ఈ ప్రాంతాలకు అధిక సంఖ్యలో వస్తారు. తెలిసి తెలియక ఇతర రాష్ట్రాలు,ఇతర దేశాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో లభ్యమయ్యే మద్యాన్ని ఈ ప్రాంతానికి తీసుకురాకూడదు. అలా చేసిన వారిపై రాష్ట్ర ఎక్సైజ్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయటంతో పాటు, జైలుకి కు పంపే అవకాశం ఉందన్నారు. టూరిస్ట్ బస్సు యజమాను లు, టాక్సీ డ్రైవర్లు ఈ విషయంలో జాగ్రత్త వహించాలని ఇతర ప్రాంతాల మద్యంతో పట్టుబడితే కేసులు నమోదు తో పాటు వాహనాలు జప్తు చేయబడతాయని సిఐ తెలిపారు. స్వగ్రామాలకు వచ్చే వారు ఇబ్బందులకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులకు సహకరించి ఇతర ప్రాంతాల మద్యం తీసుకురావద్దని సిఐ రాంబాబు కోరారు.

# 11న ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి, సభ్యులు ఏలూరు రాక



**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఈనెల 11న ఆదివారం ఏపీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ , ఐదుగురు సభ్యులు ఏలూరు గిరిజన భవన్ కు రానున్నారని ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ ఆల్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు తెలిపారు.మంగళవారం వెంకటేశ్వర్లు బృందం కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డిని ఏలూరులో కలిసి ఈ నెల 11వ తేది ఆదివారం నిర్వహించబోయే కార్యక్రమానికి ఆహ్వానించారు. కమిషన్ చైర్మన్ , ఐదుగురు సభ్యులకు అభినందన సభను ఏర్పాటు చేసి సన్మానిస్తామన్నారు.అదే సభలో సేవా కార్యక్రమం లో భాగంగా 200 మంది పేద విద్యార్థిని, విద్యార్థులకు విద్యాపరమైన ప్రోత్సాహాన్ని అందిస్తామన్నారు.

ఏలూరు పరిసర ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు ప్రత్యేక ట్యూషన్ సెంటర్లను నిర్వహిస్తున్న ఏ.వి.ఆర్ విజ్ఞాన కేంద్రం ఇప్పటికే అకడమిక్ , కల్చరల్ అంశాల్లో పోటీలు నిర్వహించి 200 మంది విజేతలను ఎంపిక చేసింది అన్నారు. వారికి విద్యాపర ప్రయోజనకర బహుమతులను అందజేస్తున్నామన్నారు.ఆదివారం సభ మూడవ కార్యక్రమంగా ఎస్సీ ,ఎస్టీ,బీసీ వర్గాలకు చెందిన ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ,బహుజన ఉద్యోగులు - అధికారులఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 2026 సంవత్సర డైరీల ఆవిష్కరణ ఉంటుందని దేవరకొండ వెంకటేశ్వర్లు తెలిపారు.చైర్మన్ని ఆహ్వానించిన వారిలో గోపిరెడ్డి దుర్గ ,జగన్నాథం బాలరాజు,పేరం అంజలి,మెర్సీ ప్రిసిల్లా, సౌజన్య ,కొమ్మోజు శ్రీనివాసరావు, పెరియార్, పాము రవీంద్రనాథ్,దాసరి సందేశ్, వల్లకవి శ్రీనివాసరావు, మాధవరావు, దాసరి వెంకన్న, చరణ్ తేజ, అడ్వకేట్ ప్రకాశం, దేవరపల్లి రత్నబాబు,పీవీవీ విజయకుమార్, ప్రముఖ సామాజిక వేత్తలు విక్రమ్ కిషోర్, కారంకి శ్రీనివాసరావు, కృష్ణ ప్రసాద్ , సుబ్రహ్మణ్యం, తదితరులు ఉన్నారు.

# రిటైర్డ్ జడ్జ్ గంగయ్య మృతి



**ఉండి,మేజర్ న్యూస్:** రిటైర్డ్ జడ్జి, దాత పెరికల గంగయ్య (95) ఆకస్మిక మృతి తమ గ్రామానికి తీరని లోటు అని చెరుకువాడ గ్రామ సర్పంచ్ కొండవీటి సాంబశివరావు, టిడిపి గ్రామ అధ్యక్షులు ఉంగరాల నాగేశ్వరరావు అన్నారు. ఉండి మండలం చెరుకువాడ గ్రామానికి చెందిన రిటైర్డ్ జడ్జి పెరికల గంగయ్య మంగళవారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు పలువురైన మృతదేహానికి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ పెరికల గంగయ్య సేవలు ఎనలేనివని తన సొంత నిధులతో వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించడమే కాకుండా ఆలయ పోషణార్థం తనకున్న ఏడెకరాల వ్యవసాయ భూమిని వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఇవ్వడం అభినందనీయమని అన్నారు. గ్రామంలో కళ్యాణ మండపం అందుబాటులో లేకపోవడంతో కళ్యాణ మండపాన్ని నిర్మించి పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారని గుర్తు చేశారు. అటువంటి వ్యక్తి మృతి గ్రామానికి తీరని లోటు అని ప్రతి ఒక్కరూ గంగయ్యను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు జడ్జిగా సమాజానికి ఎనలేని సేవలు చేశారని అన్నారు. పెరికల గంగయ్య కు ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు.

# గ్రామాలలో స్వచ్ఛ సంక్రాంతి - స్వచ్ఛ పంచాయతీ కార్యక్రమాలు

**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్** గ్రామలను చెత్త రహిత గ్రామపంచాయతీలు గా ప్రధాన అంశంతో ప్రభుత్వం చేపట్టినటువంటి ః స్వచ్ఛ సంక్రాంతి -స్వచ్ఛ పంచాయతీ ః కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజా పరిషత్ అధికారి కే .కిరణ్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా కొయ్యలగూడెం మండలం పరిధిలో ఉన్న సీతంపేట గ్రామంలో మంగళవారం ః స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ పంచాయతీ ః కార్యక్రమాన్ని నిర్వహించి కొయ్యలగూడెం - జంగారెడ్డిగూడెం మెయిన్ రోడ్డుకి ఇరువైపులా ఉన్నటువంటి చెత్తను జెసిబితో ట్రాక్టర్ల పై తొలగించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా



గ్రామాలలోని ప్రతి ఒక్కరూ చెత్తను రహదారుల వెంబడి వెయ్యడం కాకుండా పంచాయతీ వాహనాల్లో చెత్తను వెయ్యాలని లేదా డంపింగ్ యార్డ్ ప్రదేశాలకు తరలించాలని ప్రజలకు తెలియజేశారు. పంచాయతీ అభివృద్ధి అధికారి చిన రామారావు మాట్లాడుతూ పరిసరాలు పరిశు భ్రంగా ఉంచడంతో ఆరోగ్య గ్రామపంచా యతీలుగా తీర్చిదిద్దుతామని ప్రతి ఒక్కరు చెత్తను ఖాళీ ప్రదేశాలలో రోడ్ల వెంబడి వేయకూడదని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ తోటకూర పద్మావతి, శ్రీనివాస్,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తడికలపూడిలో రూ.30 లక్షలతో కొత్త హెూమియో హాస్పిటల్



**కామవరపుకోట,మేజర్ న్యూస్ :** మండలంలోని తడికలపూడిలో రూ.30 లక్షలతో నూతన హెూమియో హాస్పిటల్ నిర్మాణానికి పాత బందుల దొడ్డి స్థలాన్ని ఇచ్చేందుకు గ్రామస్తులు అంగీకారం తెలిపారు.గత కొన్నేళ్లుగా హెూమియో హాస్పిటల్ కోపరేటివ్ బ్యాంకులోని ఓ చిన్నగదిలో నిర్వహిస్తున్నారు. ఇక్కడ మందులు పెట్టుకునేందుకు,పేషెంట్లు కూర్చునేందుకు కూడా సరైన స్థలం లేక వైద్యులు కూడా ఇబ్బందికర వాతావరణంలో విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పుడు హాస్పటల్ నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరీ కావడంతో స్థలం కోసం గ్రామస్తులు అందరూ గాంధీ బొమ్మ సెంటర్ లోని బందుల దొడ్డిలో హాస్పటల్ నిర్మించేందుకు గ్రామస్తులు అంగీకారం తెలిపారు. త్వరలోనే ఈ స్థలంలో హెూమియో హాస్పిటల్ నిర్మిస్తామని వైద్యురాలు డాక్టర్ రఫీ ఫర్విన్ షేక్ తెలిపారు. కార్యక్రమంలో మోటిపల్లి రాధాకృష్ణ,తడికలపూడి కో-ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ తూతా బాలాజీ కుమార్, ఈడ గంగయ్య,సింగా వరపు షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# మహాదేవపట్నంలో మీ భూమి - మీ హక్కు రీసర్వే గ్రామ సభ



**ఉండి, మేజర్ న్యూస్:** ఉండి మండలం మహాదేవపట్నం గ్రామంలో మీ భూమి మీ హక్కు రీ సర్వే గ్రామసభ సర్పంచ్ సుబ్బలక్ష్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్, ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తుగ నాగరాజు, తాహసిల్దార్ కావడి నాగార్జున హాజరయ్యారు. రీ సర్వే పూర్తి చేసుకున్న పంట పొలాలకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగరాజు మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకాలు లేక భూమి సరిహద్దులు సరిగా లేక రైతులు తరచూ ఇబ్బందులు పడేవారని గొడవలు కూడా పడిన సందర్భాలు ఉన్నాయని వాటిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రీసర్వే కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయించారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి చిన్నారావు, పంచాయతీ కార్యదర్శి జేవీటి నాయుడు,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి వనమా శ్రీనివాస్,ఉప సర్పంచ్ సుబ్బరాజు, నాయకులు శివరాజు తోపాటు కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం



**చాట్రాయి, మేజర్ న్యూస్,** గృహ నిర్మాణ సమాచారం చపౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశాల మేరకు అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి 5 వేల రూపాయల తక్షణ సహాయం అందజేసినట్లు చనుబండ సొసైటీ చైర్మన్ మోరంపూడి శ్రీనివాసరావు తెలిపారు. చిరగా గోపాల్ కు చెందిన తాటాకు ఇల్లు షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైన సంగతి తెలిసిందే. విషయం తెలిసిన మంత్రి కొలుసు వెంటనే స్పందించి తక్షణ సాయం అందించడం మంత్రి లోని మానవత్వాన్ని తెలియచేస్తుందని శ్రీనివాసరావు కొనియాడారు. మంత్రి కొలుసు సారథ్యంలో ప్రభుత్వం నుండి సహాయం అందేలా చేయడంతో పాటు, పక్కా గృహం మంజూరు చేయించడానికి కృషి చేస్తామని మోరంపూడి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జక్కంపూడి ప్రదీప్ కుమార్, బన్నే వీరాస్వామి, నక్క రాము, పరస శ్రీను, గవర వెంకటేశ్వరరావు, గుడిమళ్ళ బ్రహ్మయ్య, ఫిరంగి పుల్లయ్య, భూషణం, మద్దుల శ్రీను, కరిపోలు రాము, షేక్ మౌలాలి, విస్సంపల్లి రాజా తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షమానికి కృషి





## - ఎంపీ పుట్టా మహేష్, ఎమ్మెల్యే బడేటి చంటి

**ఏలూరు,మేజర్ న్యూస్:** దివ్యాంగులకు అండగా ఉంటానని, వారి సంక్షమం కోసం కృషి చేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చారు. మంగళవారం ఉదయం ఏలూరు పట్టణ సమీపంలోని దొండపాడులో ఉమా ఎడ్యుకేషనల్, టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని ఎంపీ సందర్శించారు. సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా ఇఫ్కో - టోక్యో సంస్థ అందజేసిన వివిధ పరికరాలను 70 మంది విభిన్న ప్రతిభావంతులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్యతో కలిసి దివ్యాంగులకు వినికిడి పరికరాలు, ట్రై సైకిల్స్, కృత్రిమ పరికరాలు పంపిణీ చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.. దివ్యాంగుల జీవితాల్లో భరోసా కల్పించే విధంగా సంస్థ చేస్తున్న కృషికి అభినందనలు తెలిపారు. సీఎస్ఆర్ నిధుల ద్వారా దివ్యాంగులను ఆదుకోవడానికి తన వంతు కృషి చేస్తానని ఎంపి హామీ ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే బడేటి రాధా కృష్ణయ్య(చంటి) మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి దివ్యాంగులు ఉమా ఎడ్యుకేషనల్ టెక్నికల్ సొసైటీ అందిస్తున్న సేవలను ఉపయోగించుకోవాలని అలాగే ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.పెద్ది రెడ్డి చేస్తున్న సేవలను కొనియాడారు.72 మంది లబ్ధిదారులకు వారి అవసరాల మేరకు ఈ క్రింది ఉపకరణాలను అతిథుల ద్వారా పంపిణీ చేశారు వినికిడి పరికరాలు-30,వీల్ చైర్స్ -28,కృత్రిమ అవయవాలు-10,క్యాలిపర్స్- 2ఈ కార్యక్రమంలో ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథరిటీ (ఈడా)చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, దివ్యాంగుల సంస్థ సంస్థ కోఆర్డినేటర్ డి.శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# దశలవారీగా గ్రామాల్లోని సమస్యలు పరిష్కరిస్తాం

**- మన పల్లెకు - మన ఎంపీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎంపీ పుట్టా మహేష్**
**- ముసునూరు గ్రామంలో తొలి పర్యటన**



**ముసునూరు,మేజర్‌న్యూస్ :** గ్రామాల్లోని సమస్యలను స్వయంగా తెలుసుకోవడం కోసమే ‹మన పల్లెకు మన ఎంపీ› కార్యక్రమం మొదలు పెట్టడం జరిగిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పేర్కొన్నారు.నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండల కేంద్రంలో తొలిసారిగా ‹మన పల్లెకు మన ఎంపీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ నిధుల సమస్య ఉన్నప్పటికీ దశలవారీగా అభివృద్ధి సంక్షమ కార్యక్రమాలను అమలుచేస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వం గ్రామాలలో సౌకర్యాల పట్ల నిర్లక్ష్యం వహించిందన్నారు. తాను ఎంపీ అయిన తర్వాత గత కొద్ది నెలలుగా అనేక గ్రామాలలో శ్మశాన వాటికల నిర్మాణానికి నిధులు మంజూరు చేసామని చెప్పారు.ఒక్క ముసునూరు మండలంలోనే 60 లక్షల నిధులను శ్మశాన వాటికలకు కేటాయించడం జరిగిందన్నారు. తాజాగా ముసునూరు ఎస్సీ కాలనీవాసుల శ్మశాన వాటిక కోసం తక్షణం 20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఎంపీ సభా ముఖంగా ప్రకటించారు. పొగాకు ఉత్పత్తులపై జీఎస్టీ పెంచడంవల్ల పొగాకు రైతులకు నష్టం జారుతుందని కొంతమంది రైతులు ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎంపీ రైతుల ఆందోళనలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తానని హామీ ఇచ్చిన ఎంపీ, నకిలీ సిగరెట్ల అమ్మకాలను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు పొగాకుతో పాటు పామాయిల్ పంటపై దృష్టి పెట్టాలని కోరారు. విమాన ఇంధనంగా పామాయిల్ వాడేందుకు శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనలు విజయవంతం అయ్యాయన్నారు.కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు గద్దే రఘుబాబు, మండల కూటమి పార్టీల నేతలు, యూనిట్ ఇంచార్జీలు, క్లస్టర్ ఇంచార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## ప్రజలపట్ల పూర్తి బాధ్యతగా పనిచేస్తున్నాం :ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తి బాధ్య తాయుతంగా పనిచేస్తు న్నామని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం మండలం జగన్నాధపురం, ఆరుళ్ల, నందమూరు గ్రామాలలో మంగళవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి, అధికారులతో కలిసి సమస్యలను పరిష్కారించే విధంగా అధికారులకు సూచించారు. జగన్నాధపురం గ్రామంలో జల జీవన్ మిషన్ ద్వారా కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన ఓ. హెచ్. ఎస్.ఆర్.150 లీటర్ల సామర్థ్యంగల రక్షిత మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ ను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఎంతో బాధ్యతాయుతంగా ప్రజా సమస్యలను పరిష్కరించడమే కాకుండా, భారీ ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రైతుల గౌరవం నిలబెట్టే విధంగా ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజలు గమనించాలని, గత ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసాన్ని గుర్తించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఇన్చార్జి ఈతకోట తాతాజీ,ఎమ్మార్వో సునీల్ కుమార్, ప్రభుత్వ అధికారులు, అడపా ప్రసాద్,పుల్లా బాబి, జడ్పిటిసి, ముత్యాల ఆంజనేయులు, ఉండ్రాజువారపు చంద్రిక, చాపల రమేష్,చేపల మంగాబాయ్,చెరుకూరి సోమశేఖర్,పాలూరి వెంకటేశ్వరరావు, వాడపల్లి సుబ్బరాజు,ములగాల శివ,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 8న వైసిపి సంస్థాగత సమావేశం



**కుక్కునూర్,మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి పార్టీ నిర్మాణ సంస్థగత సమావేశం కుక్కునూరు మండలంలో ఈనెల 8న ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర రాజేష్ తెలియచేశారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు , ఎమ్మెల్సీ ,పార్లమెంట్ పరిశీలకులు వంకా రవీంద్రనాథ్ ,పార్లమెంట్ సమన్వయకర్త మరియు రాష్ట్ర యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కారుమూరి సునీల్ కుమార్,పోలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తెల్లం బాలరాజు పాల్గొంటారని అయన తెలియచేశారు.

ఈ సమావేశానికి రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా పార్టీ కమిటీ సభ్యులు,జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు,జిల్లా అనుబంధ విభాగల కమిటీ సభ్యులు, నియోజవర్గ స్థాయి నాయకులు పాల్గొంటారు అందువల్ల కుక్కునూరు మండల నాయకులూ, మండల పార్టీ కమిటీ సభ్యులు, మండల అనుబంధ విభాగా అధ్యక్షులు గ్రామ కమిటీ సభ్యులు గ్రామ అనుబంధ విభాగాల అధ్యక్షులు,పార్టీ నాయకులు కార్యకర్తలు ,పార్టీ శ్రేణులు పాల్గొని కార్యక్రమని జయప్రదం చెయ్యాలని వారు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వ పాలనలో రెండు కళ్ళుగా అభివృద్ధి - సంక్షమం





**- డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు**

**పాలకోడెరు,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి - సంక్షమం రెండుకళ్ళుగా ముందుకు సాగుతున్నట్లు డిప్యూటీ స్పీకర్, శాసనసభ్యుడు కనుమూరి రఘురామకృష్ణంరాజు పేర్కొన్నారు. ఆయన మంగళవారం పాలకోడేరు మండలం లోని పలుచోట్ల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. గొల్లలకోడేరులో ,పాలకోడేరు లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.కొండేపూడి లో నిర్మించిన సీసీ రోడ్‌కు ప్రారంభోత్సవం చేశారు.పాలకోడేరులో వాటర్ ప్లాంట్‌కు ప్రారంభోత్సవం చేశారు.అనంతరం పాలకోడేరు సొసైటీ వద్ద రాజముద్రతో కూడిన రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి నాగరాజు యమ్ పిడిఓ రెడ్డియ్య యమ్‌పిపి బుపతిరాజు సత్యనారాయణ రాజు కునాదరాజు మురళి కృష్ణ రాజు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి 'కొలుసు' చొరవతో రైతన్నలకు మేలు



**చాట్రాయి,మేజర్‌న్యూస్,** మంత్రి కొలుసు పార్థసారధి చొరవతో రైతన్నలకు మేలు జరుగుతుందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఇజ్జిగాని వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలోని చాట్రాయి నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ (వేంసూరు) కాలవ లోని తూడు తొలగింపు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇజ్జిగాని మాట్లాడుతూ కాలవలో ఉన్న జంగిల్ తొలగించడం ద్వారా నీరు కాలవలో వేగంగా పయనిస్తుందన్నారు. దీంతో రైతుల పంటకు నీరు సకాలంలో అందుతుందని కూటమి ప్రభుత్వం రైతన్నలకు మేలు చేసే విధంగా కృషి చేస్తుందన్నారు. ఆరు లక్షల రూపాయల నిధులతో 1550 మీటర్లు దూరం పనులు చేపట్టనున్నట్లు ఇజ్జిగాని తెలిపారు. సకాలంలో జంగిల్ తొలగింపు పనులు చేపట్టినందుకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి కొలుసు పార్థసారధిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి ఈ విజయలక్ష్మి, ఎన్ హెచ్ పి చైర్మన్ రాపర్ల బాలకృష్ణ, టిడిపి జిల్లా నాయకులు మందపాటి బసవ రెడ్డి, జనసేన మండల ఉపాధ్యక్షుడు తుమ్మల జగన్, ఆదిమూల నాగమోహన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## రామిరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్



**కుక్కునూరు,మేజర్ న్యూస్:** సంక్రాంతి పండగను పురస్కరించుకొని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో, మండవ రామిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో వారి కుమారుడు మండవ శ్యాం సుందర్ రెడ్డి సహకారంతో మండల స్థాయి క్రిట్ టోర్నమెంట్ స్థానిక చర్చి హాస్టల్ ప్రాంగణంలో ప్రారంభమైంది. ఈ క్రికెట్ టోర్నమెంట్ను సీఐటీయూ సీనియర్ నాయకులు మహబూబ్ పాషా, వైఎస్ఆర్సిపి నాయకులు రావు వినోద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి నాగేంద్రరావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా మండల రామిరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో వారి కుమారుడు మండల శ్యాంసుదర్ రెడ్డి సహకారంతో యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా ఉండేందుకు క్రమం తప్పకుండా ప్రతి ఏడాది ఈ క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో క్రీడాకారులు పాల్గొని విలువైన బహుమతులు గెలుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు మల్లెల. ముక్తేశ్వరరావు, డివైఎఫ్ఐ నాయకులు పూలదాసు రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజ్జి రాజులు, నాయకులు వీరయ్య పాల్గొన్నారు.

## ఎన్జీవో సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలుగా లీలారాణి ఏకగ్రీవం





ఏలూరు,మేజర్ న్యూస్ : ఏలూరు జిల్లా ఏపీ ఎన్ జిఓ జిల్లా ఎన్నికలు స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ డీసీఎంఎస్ గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో సోమవారం జరిగాయి. కైకలూరు సిహెచ్ సి లో హెడ్ నర్స్ గా పనిచేస్తున్న మార్లపూడి లీలారాణి ఎన్జీవో సంఘం ఉపాధ్యక్షురాలుగా ఏకగ్రీవ ఎన్నికయ్యారు. మిత్రులు శ్రేయోభిలాషులు,కుటుంబ సభ్యులు శాలువాలు కప్పి పుష్ప గుచ్చాలు అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భ ంగా లీలారాణి మాట్లాడుతూ ఎంతో గౌరవంతో నాకు ఈ పదవి అప్పగించిన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చోడగిరి శ్రీనివాస్‌కి నెరు సు రామారావుకి నాతోటి ఎన్నికైన ఎన్జీవో అసోసియేషన్ నాయకు లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ పదవి నాతోటి ఉద్యోగుల కోసం సమర్ధవంతంగా పని చేసి సంఘానికి మంచి పేరు తీసుకొస్తానని హామీ ఇచ్చారు.